క్లుప్తంగా

న్యూట్రిషన్ కిట్ల పంపిణీ

వలిగొండ : మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో గర్భిణులకు శనివారం న్యూట్రిషన్ కిట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్, ఎంపీడీఓ గీతా రెడ్డి, వైస్ ఎంపీపీ బాతరాజు ఉమా బాలనర్సింహ, వైద్యాధికారులు వేణు, స్వామి, జ్యోతి, ఉదయ్ కిరణ్, సూపర్ వైజర్లు సువర్ణ కుమారి, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని ఆధ్యాత్మిక భక్త సమాజం నూతన కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా భారత పురుషోత్తం, గౌరవ అధ్యక్షుడిగా కట్కూం తుకారాం,ఉపాధ్యక్షుడిగా చక్రాల నర్సింహ, ప్రధాన కార్యదర్శిగా నోముల అశోక్, సహాయ కార్యదర్శిగా సుంకి వెంకటేశం, కన్వీనర్‌గా సీత సత్యనారాయణ, కోశాధికారిగా పుప్పాల నాగేశ్వర్, సభ్యులుగా సీత రాములు, చిట్టిపోలు గోవర్ధన్, ఎలగందుల రవీందర్, రుద్ర వెంకటయ్య, ఎలగందుల నర్సింహ, భువనగిరి యాదగిరి, బొమ్మ పాండు, కొంక వీరేశం, బాలయ్య ఎన్నికయ్యారు.

సాగునీరందించాలని వినతి

భువనగిరిటౌన్ : కాలువల ద్వారా సాగునీరందించాలని కోరుతూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో శనివారం నీటి పారుదల శాఖ అధికారులకు వినతిపత్రం అందజేశారు. వెంకిర్యాల చెరువులోకి నీరు విడుదల చేయాలని, రాఘవాపురం నుంచి వయా బ్రాహ్మణపల్లి నుంచి బొల్లేపల్లి కాలువకు నీరు విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పోత్నక్ ప్రమోద్‌కుమార్, బర్రె జహంగీర్, పిట్టల బాలరాజు, వడిచెర్ల శరత్, నాకోటి రాము, దర్గాయి హరిప్రసాద్, నర్సింహ చారి, మచ్చ నర్సింహ, రాజు పాల్గొన్నారు.

మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు

యాదగిరిగుట్ట: మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని యాదగిరిగుట్ట ట్రాఫిక్ సీఐ శివశంకర్‌గౌడ్ అన్నారు. శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడిన 18 మందికి ఆలేరు జేఎఫ్‌సీఎం కోర్టు జరిమానాలతో పాటు జైలు శిక్షను విధించినట్లు తెలిపారు. 11మందికి రూ.2వేల జరిమానా, ఆరుగురికి 2వేల జరిమానాతో పాటు ఒక రోజు జైలు శిక్ష, ఒకరికి రూ.2వేల జరిమానాతో పాటు రెండు రోజుల జైలు శిక్షను విధించినట్లు తెలిపారు.

గడువు పొడిగించాలి

భువనగిరిటౌన్ : బీసీ కుల వృత్తి దారులకు రూ. లక్ష ఆర్థికసాయం చేసేందుకు తీసుకుంటున్న దరఖాస్తుల గడువు తేదీని పొడిగించాలని వైఎస్సార్ తెలంగాణ పార్టీ జిల్లా అధ్యక్షుడు అతహర్ శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కుల, ఆదాయ సర్టిఫికెట్ల జారీలో జాప్యం జరుగుతుండడంతో దరఖాస్తు చేసుకోవడానికి ఆలస్యమవుతుందన్నారు. దరఖాస్తు దారుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని దరఖాస్తు స్వీకరణ గడువును కనీసం ఒక నెల రోజులు పొడగించాలన్నారు.

వలిగొండ : బీసీ కుల వృత్తుల వారికి ప్రభుత్వం ప్రకటించిన రూ. లక్ష ఆర్థికసాయం దరఖాస్తు గడువు జూన్ 10 వరకు పొడిగించాలని సీపీఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. లబ్ధిదారులకు ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రాలు పొందడానికి మీ సేవ లో సర్వర్ బిజీ వస్తుందన్నారు. ధ్రువీకరణ పత్రాలు ఆలస్యం అవుతున్నందున గడువు పొడిగించాలని కోరారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

మోటకొండూర్ : మండల కేంద్రంలోని బిక్కేరు వాగు మట్టిని కడిగి ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను శనివారం ఎస్‌టీటీ పోలీసులు పట్టుకున్నారు. ట్రాక్టర్ యాజమాని నల్ల నరేష్, డ్రైవర్ కట్కూరి సత్తయ్యపై నమోదు చేసినట్లు ఎస్సై తేజం రెడ్డి తెలిపారు.

రామకృష్ణ సాయి మందిరంలో అన్నదానం

రాజాపేట : మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో శనివారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రమేష్, శ్రీనివాస్, నర్సింహులు, శేఖర్, సత్యనారాయణ, సంతోష్ పాల్గొన్నారు.

వాటర్ క్యాన్ల పంపిణీ

రాజాపేట : మండలంలోని బొందుగుల గ్రామస్తులకు శనివారం బీర్ల అయిలయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో వాటర్ క్యాన్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మహేందర్ గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని వాచ్యాతండా నుంచి జనగాం రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి శంకస్థాపన చేయడంపై ఆ డీసీసీబీ మాజీ డైరక్టర్, కాంగ్రెస్ జిల్లా నాయకుడు గడ్డం మురళీధర్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. రైతులు, గిరిజనులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

దత్తత తీసుకుంటానని చెప్పడం హాస్యాస్పదం

గుండాల : గుండాల మండలానికి సాగు నీరు రాకుండా అడ్డుకున్న మంత్రి పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మండలాన్ని దత్తత తీసుకుంటానని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని టీపీసీసీ మెంబర్ అండెం సంజీవరెడ్డి అన్నారు. శనివారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఎర్రబెల్లి రాష్ట్రాన్ని కాకుండా పాలకుర్తి నియోజకవర్గానికే మంత్రిగా వ్యవహరిస్తుండడం సిగ్గుచేటన్నారు.

గిరిజనుల అభ్యున్నతికి సీఎం కృషి

• ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి


సంస్థాన్ నారాయణపురం : సమావేశంలో మాట్లాడుతున్న కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి



యాదగిరిగుట్ట రూరల్: లప్పానాయక్‌తండాలో మాట్లాడుతున్న జెడ్పీటీసీ తోటకూరి అనురాధ


తుర్కపల్లి : బీల్యానాయక్ తండాలో మాట్లాడుతున్న ఎంపీపీ సుశీలరవీందర్‌నాయక్


బీబీనగర్ : రావిపహాడ్ తండాలో పూజలు చేస్తున్న గిరిజనులు

సంస్థాన్ నారాయణపురం: గిరిజనుల అభ్యున్నతికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండలంలోని వాచ్యాతండాలో శనివారం గిరిజన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవా లాల్ చిత్రపటానికి పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసిన ఘనత కేసీఆర్‌దే అన్నారు. మండలంలోని తండాల అభివృద్ధికి రూ.50కోట్లతో ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. రూ.11కోట్లతో తండాలలో బీటి రోడ్ల నిర్మాణం చేపట్టామన్నారు. అనంతరం రూ. 3కోట్ల నిధులతో వాచ్యాతండా నుంచి జనగాం వరకు బీటీరోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. రూ.2కోట్లుతో సంత్ సేవా లాల్ భవనం నిర్మాణం చేస్తానన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో తండాలను అన్నిరంగాల్లో అభివృద్ధి చేశామన్నారు. ఈ సందర్భంగా గిరిజన మహిళలు చేసిన నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుత్త ఉమాదేవి, జెడ్పీటీసీ వీరమళ్ల భానుమతి, పీఏసీఎస్ చైర్మన్ జక్కిడి జంగారెడ్డి, ఎంపీడీఓ రాములు, వైఎస్ ఎంపీపీ రాజు, సర్పంచ్‌లు దేవిలాల్, దోనూరి జైపాల్‌రెడ్డి, సుర్వి యాదయ్య, విద్యాసాగర్, శంకర్, పాపయ్య, కళమ్మ, రాజు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తండాలను అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్‌దే : జెడ్పీటీసీ

యాదగిరిగుట్ట రూరల్: గిరిజనుల తండాలను అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్‌దేనని జెడ్పీటీసీ తోటకూరి అనురాధ అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండలంలోని లప్పానాయక్ తండాలో నిర్వహించిన గిరిజనోత్సవం కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. గిరిజన తండాలను సీఎం కేసీఆర్ గ్రామ పంచాయతీలుగా మార్చారన్నారు. గిరిజనుల శ్రేయస్సే అనేక పథకాలు అందుబాటులోకి వచ్చాయన్నారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రభాకర్ రెడ్డి, సర్పంచ్ దీరావత్ బుజ్జి శంకర్, ఉపసర్పంచ్ మంక్యానాయక్, ఏపీఎస్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

తుర్కపల్లి: గిరిజన తండాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంపీపీ భూక్య సుశీలరవీందర్ నాయక్ అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండలంలోని బిల్యానాయక్ తండాలో శనివారం గిరిజన తండా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన పంచాయతీ భవనానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జ్యోతి భాస్కర్, ఎంపీడీఓ ఉమాదేవి, ఎంపీఓ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

బీబీనగర్: తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండలంలోని రావిపహాడ్ తండా, పెద్ద పలుగుతండా, మీదితండా, గుర్రాలదండి, రామునిగుండ్లతండాల్లో శనివారం గిరిజన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సభలను నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు మహేష్‌నాయక్, శ్రీనివాస్, లాలు, బిచ్చనాయక్ పాల్గొన్నారు.

కేసీఆర్ పాలనలో గ్రామాల అభివృద్ధి


పంచాయతీ భవనాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

రామన్నపేట : సీఎం కేసీఆర్ పాలనలో గ్రామాలు అభివృద్ధిలో దూసుకుపోతున్నాయని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని వెల్లంకి గ్రామంలో సర్పంచ్ స్వంత నిధులతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ఆయన సందర్శించారు. భవనంలోని గదులను, మీటింగ్‌హాల్‌ను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ పల్లెప్రగతి కార్యక్రమంతో గ్రామాల రూపురేఖలు పూర్తిగా మారిపోయాయన్నారు. కేంద్రప్రభుత్వం ఏటా ఇచ్చే దీన్‌దయాల్ ఉపాధ్యాయ పంచాయతీ సతత్ వికాస్ పురస్కారాల్లో 30శాతానికి పైగా అవార్డులను తెలంగాణ పల్లెలకు దక్కుతుండడం ఇక్కడిపల్లెలు సాధిస్తున్న ప్రగతికి నిదర్శనమన్నారు. సర్పంచ్ తన సొంత డబ్బులు రూ. 70లక్షలతో అధునాతన వసతులతో, కార్పొరేట్ తరహాలో గ్రామపంచాయతీ భవనాన్ని నిర్మించడం అభినందనీయమన్నారు. ఎమ్మెల్సీని సర్పంచ్ ఎడ్ల మహేందర్‌రెడ్డి, ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్‌రెడ్డిలు ఘనంగా సన్మానించారు. ఆయనవెంట మాజీసర్పంచ్ తాళ్లపల్లి సత్తిరెడ్డి, ఎడ్ల సంజీవరెడ్డి, జగన్‌రెడ్డి, కృష్ణారెడ్డి, పోలు వెంకట్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి ఉన్నారు.

పంట రుణాలు మాఫీ చేయాలి


వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

రామన్నపేట : పంట రుణాలను వెంటనే మాఫీ చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్‌రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం పంట రుణాలను మాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ రైతు సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు జెల్లెల పెంటయ్య, బొడ్డుపల్లి వెంకటేశం, గన్నెబోయిన విజయభాస్కర్, ఆనంద్, నరేందర్, బల్గూరి అంజయ్య, హన్మంత్, సోములు, సైదులు, శ్రీనివాస్, నర్సింహ, అంజయ్య పాల్గొన్నారు.

మున్సిపాలిటీ అభివృద్ధే లక్ష్యం

చౌటుప్పల్ : మున్సిపాలిటీ అభివృద్ధే లక్ష్యమని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని 07, 18వ వార్డుల్లో ఆయన పర్యటించారు. కాలనీల్లో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. స్థానికులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న అన్నారు. కాలనీల్లో పూర్తిస్థాయిలో మౌలిక వసతులు కల్పిస్తామని తెలిపారు ఆయన వెంట సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, వార్డు అధ్యక్షుడు సుర్కంటి నవీన్ రెడ్డి, తడక అమర్, మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు పోలోజు శ్రీధర్‌బాబు, గోపగోని లక్ష్మణ్, సంజయ్‌బాబు, తడక చంద్రకిరణ్, బీమిడి రాంరెడ్డి, పరమేష్, మల్లేష్, బొమిరెడ్డి వెంకట్‌రెడ్డి, నర్సింహ పాల్గొన్నారు.

ఎరువులు, విత్తనాల దుకాణాల్లో తనిఖీలు


మోత్కూరు : స్టాక్ రికార్డులు పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారులు


సంస్థాన్‌నారాయణపురంలో..

మోత్కూరు, అడ్డగూడూరు : మోత్కూరు మండల కేంద్రంలోని రామలింగేశ్వర అగ్రిమాల్, మన గ్రోమోర్ సెంటర్, శ్రీ బాలాజీ ఫెస్టిసైడ్స్‌లో శనివారం వ్యవసాయ అధికారులు తనిఖీలు నిర్వహించారు. స్టాక్ రికార్డులను పరిశీలించారు. అధిక ధరలకు విక్రయించినా, నకిలీ విత్తనాలు అమ్మినా షాప్ లైసెన్సులు రద్దు చేస్తామని ఏడీఏ పద్మావతి హెచ్చరించారు. డీలర్లు స్టాక్ బోర్డు, లైసెన్సు దుకాణం ఎదుట ప్రదర్శించాలన్నారు. విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసిన రైతులు తప్పనిసరిగా రశీదులు తీసుకోవాలని సూచించారు. అదే విధంగా అడ్డగూడూరులోని ఎరువులు, విత్తన దుకాణాలను ఏడీఏ పద్మావతి తనిఖీ చేశారు. రైతులకు హైబ్రిడ్ వరి విత్తనాలు అమ్మవద్దని, నూక ఎక్కువగా వస్తుండడంతో మిల్లర్లు నిరాకరిస్తున్నారని తెలిపారు. ఈ విషయంలో రైతులను కూడా చైతన్యం చేయాలన్నారు. ఆమె వెంట ఏఓలు కల్యాణి స్వప్న, లావణ్య, అరుణకుమారి, ఏఎఈఓ పావణి ఉన్నారు.

ఆత్మకూరు(ఎం) : మండల కేంద్రంలోని శ్రీమల్లికార్జున ఎరువుల దుకాణాన్ని ఏఓ శిల్ప తనిఖీ చేశారు. ఎమ్మార్పీ ధరలకే ఎరువులు విక్రయించాలన్నారు. నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఆమె వెంట ఏఈఓలు కావ్య, మనీష, క్రాంతి ఉన్నారు.

సంస్థాన్ నారాయణపురం : మండల కేంద్రంలోని విత్తన దుకాణాల్లో ఏడీఏ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో టాస్క్‌ఫోర్స్ అధికారుల బృందం తనిఖీలు నిర్వహించింది. విత్తనాలు ఎక్కడ కొనుగోలు చేశారు, బిల్లులు, గుర్తింపు పత్రాలు, స్టాక్ రికార్డులు, బిల్లులపై రైతుల సంతకాలు ఉన్నాయా తదితర అంశాలను పరిశీలించారు. తనిఖీల్లో ఏఓ ఉమారాణి, ఏఓలు యాదగిరిరావు, అంజనీ, వ్యవసాయశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పీఎన్ఆర్ ఫౌండేషన్‌తో ప్రజా సేవ


విద్యార్థినికి ఆర్థికసాయం అందజేస్తున్న నరేందర్‌రెడ్డి (ఫైల్)

వలిగొండ : యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం టేకులసోమారం గ్రామానికి చెందిన పనుమటి మధుసూదన్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి వారి తండ్రి పనుమటి నారాయణరెడ్డి (పీఎన్ఆర్) తమకు దూరమైనా ఆయన జ్ఞాపకాలు చిరకాలం నిలిచి ఉండాలని తలంచారు. ఇందుకోసం పీఎన్ఆర్ ఫౌండేషన్ ఏర్పాటు చేశారు. తమ ఫౌండేషన్ ద్వారా పేద పిల్లల చదువులకు అయ్యే ఖర్చును భరిస్తూ అక్షర దానం చేస్తూ, నవసమాజ నిర్మాణంలో భాగస్వాములు అవుతున్నారు. వయో వృద్ధులకు ఊతమిచ్చే చేతి కర్రలను పంచుతూ గొప్ప మనసును చాటుతున్నారు. వృద్ధాప్యంలో ఉన్న వారికి ఆరోగ్య సమస్యలు ఎదురైనప్పుడు వారి వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం అందిస్తున్నారు. చనిపోయినవారి అంతిమ యాత్రకుగాను గ్రామంలో వైకుంఠ రథాలను సమకూర్చారు. యువతకు ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నారు. ప్రజలకు సేవ చేయడం ద్వారా నాన్న జ్ఞాపకాలను బతికించుకుంటున్నామన్న సంతృప్తి మిగులుతోందని అంటున్నారు ఈ సోదరులు.

కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దాలి


భువనగిరి : కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దాలని ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్ అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మన ఊరు – మన బడి కార్యక్రమంపై శనివారం ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీ నరేందర్‌రెడ్డి, ఎంఈఓ నాగవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

నోట్ పుస్తకాలు అందజేత


నోట్ పుస్తకాలతో విద్యార్థులు

రాజాపేట : మండలంలోని చల్లూరు గ్రామంలోని ఉన్నత పాఠశాల విద్యార్థులకు గ్రామాని చెందిన మీస కరుణాకర్ జ్ఞాపకార్థం అతడి మిత్రులు చాడ బంగారి, ఆముదాల అజయ్ ఆధ్వర్యంలో శనివారం నోట్‌పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రాజు, ఉపాధ్యాయులు లింగారెడ్డి, స్వామి, కోటి, గౌస్, పీఏసీఎస్ డైరెక్టర్ కృష్ణ, ఎంపీపీఎస్ చైర్మెన్ బంత సుధాకర్, సామల జానకిరాములు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన


అవగాహన కల్పిస్తున్న డాక్టర్ కల్పన

మోత్కూరు : సీజనల్ వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలని డాక్టర్ కల్పన అన్నారు. మండలంలోని దత్తప్పగూడెం హెల్త్ సబ్ సెంటర్‌లో జన ఆరోగ్య సేవా సమితి మాస సమావేశంలో పాల్గొని సీజనల్‌లో వచ్చే వ్యాధులు, జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎలుగు శోభ, ఎంపీటీసీ లక్ష్మణాచారి, రాగిబావి సర్పంచ్ రాంపాక నాగయ్య, ఏఎన్ఎం శైలజ, అంగన్‌వాడి టీచర్లు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

సాంకేతికరంగంలోనే ఉపాధి అవకాశాలు


సెయింట్‌మేరీస్ ఇంజనీరింగ్ కళాశాలలో డ్యాన్స్ చేస్తున్న విద్యార్థినులు


విజ్ఞాన్ కళాశాలలో..

భూదాన్‌పోచంపల్లి : సాంకేతిక రంగంలోనే మెరుగైన ఉపాధి అవకాశాలు ఉన్నాయని సెయింట్ మేరీస్ ఇంజనీరింగ్ సంస్థల వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ కేవీకే రావు అన్నారు. మండలంలోని దేశముఖిలోని సెయింట్ మేరీస్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం కళాశాల వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో శ్రమించి తాము ఎంచుకున్న లక్ష్యాలను చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో కళాశాలల సెక్రటరీ శ్రీహర్ష, డైరెక్టర్ డాక్టర్ ఎం.సత్యనారాయణ, ప్రిన్సిపల్ డాక్టర్ గౌతమ్, డాక్టర్ కమల్ హాస్, హెచ్‌ఓడీలు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

విజ్ఞాన్‌లో..

మండలంలోని దేశ్‌ముఖిలోని విజ్ఞాన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో శనివారం వాంష్–23 నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అలాగే వర్ణం బ్యాండ్, డీజే మార్క్, డీజే పృథ్వీ, డీజె నైట్ కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. స్పై సినిమా హీరోయిన్ ఐశ్వర్య మీనన్, సానియా ఠాకూర్, స్పై, మేము ఫేమస్ చిత్ర యూనిట్ బృంద సభ్యులు విద్యార్థులతో సరదాగా ముచ్చటించారు. అనంతరం వివిధ పోటీలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సీఈఓ బోయపాటి శ్రవన్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. దుర్గాప్రసాద్, హెచ్‌ఓడీలు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తున్న ప్రభుత్వం



సమావేశంలో మాట్లాడుతున్న సుధాకర్

ఆలేరు రూరల్: తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రభుత్వం ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తుందని బీఎస్పీ ఆలేరు నియోజకవర్గ అధ్యక్షుడు వల్లూరు సుధాకర్ అన్నారు. శనివారం బీఎస్పీ నాయకులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆలేరు ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసు పక్కన ఉన్న గిరిజన బాలుర వసతి గృహన్ని పట్టించుకోకపోవడం దురదృష్టకరమన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉత్సవాల పేరుతో వేల కోట్లు ఖర్చు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జ్ రాజు, రవివర్ధన్, శ్రీశైలం, సోమరుషి, మండల అధ్యక్షుడు నవీన్‌కుమార్, కార్తీక్ పాల్గొన్నారు.

ఉత్తమ రక్తదాత అవార్డు గ్రహీతకు సన్మానం



మోత్కూరు : అహ్మద్‌ను సన్మానిస్తున్న రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు

మోత్కూరు : గవర్నర్ తమిళిసై చేతుల మీదుగా ఉత్తమ రక్తదాత అవార్డు అందుకున్న మోత్కూరుకు చెందిన ఆర్టిస్ట్, రెడ్‌క్రాస్ కమిటీ సభ్యుడు ఎండీ.అహ్మద్‌ను శనివారం ఇండియన్ రెడ్‌క్రాస్ యాదాద్రి భువనగిరి జిల్లా, మోత్కూరు శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ జి.లక్ష్మినర్సింహ్మారెడ్డి, మోత్కూరు బ్రాంచి అధ్యక్షుడు సత్యనాథ్, మెట్టు మంగేష్, ముప్ప వెంకట్‌రెడ్డి, జిల్లా డైరెక్టర్లు కె.ప్రభాకర్‌రెడ్డి, ఎస్.ఎన్.చారి, పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, ఎండీ.ఖలీల్, మున్సిపల్ వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, బాలెంల మధు, డాక్టర్ మధు, కళ్యాణ్‌చక్రవర్తి, అనిల్ చేపూరి, సోమ వెంకన్న, గుండు ప్రసాద్ పాల్గొన్నారు.

సీఐ సరేందర్ రెడ్డికి..

రాజాపేట : మండలంలోని రేణికుంట పరిధిలో నిర్మిస్తున్న శ్రీ సంకల్పసిద్ధి వెంకటేశ్వర స్వామి దేవాలయ కమిటీ సభ్యులు శనివారం యాదగిరిగుట్ట రూరల్ సీఐ సరేందర్‌రెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి, ఎల్లారెడ్డి, బద్రీనాథ్, శ్రీనివాస్, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లోని చెరువులను గోదావరి జలాలతో నింపాలి


చెరువును పరిశీలిస్తున్న మత్స్యకార్మిక సంఘం సభ్యులు

వలిగొండ : గ్రామాల్లోని చెరువులను గోదావరి జలాలతో నింపాలని మత్స్య సహకార సంఘాల రాష్ట్ర నాయకుడు పిట్టల అశోక్ ముదిరాజ్ అన్నారు. శనివారం మండలకేంద్రంలోని పెద్ద చెరువును పరిశీలించి మాట్లాడారు. జిల్లాలోని మూసీ పరివాహక ప్రాంతంలో ఉన్న గొలుసు కట్టు చెరువులలోకి మూసీ నీరు రావడంతో అవి కాలుష్యమయంగా మారుతున్నాయన్నారు. కార్యక్రమంలో సతీష్ రాస వెంకట్ ముదిరాజ్, కిష్టయ్య, మాటూరీ క్రిష్ణ, జంగయ్య, మహేష్ పాల్గొన్నారు.

కల్వర్టుకు శంకుస్థాపన

ఆలేరు రూరల్: మండలంలోని శర్బనాపురం గ్రామంలో జెడ్పీ నిధులతో చేపట్టిన కల్వర్టు నిర్మాణ పనులకు జెడ్పీటీసీ కుడుదుల నగేష్ శనివారం శంకుస్థాపన చేశారు. అనంతరం ఉపాధిహామీ పనులు చేస్తున్న కూలీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కేంద్ర ప్రభుత్వం నిత్యావసర ధరలకు అనుగుణంగా కూలీల వేతనాలు పెంచాలలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గడ్డమీది నరేష్, గౌస్, పల్లె సంతోష్, నర్సింహులు, నరేష్, రమేష కుమార్ పాల్గొన్నారు.


శంకుస్థాపన చేస్తున్న జెడ్పీటీసీ నగేష్

బస్ సర్వీస్‌ను పునరుద్ధరించాలి

వలిగొండ : మండలకేంద్రం నుంచి దుప్పల్లి, గోపరాజుపల్లి , చిత్తాపురం, ముద్దాపురం గ్రామాల మీదుగా మోత్కూర్ వెళ్లే ఆర్టీసీ బస్సు సర్వీస్‌ను పునరుద్ధరించాలని ఆయా గ్రామాల ప్రజలు శనివారం యాదగిరి గుట్ట డిపో మేనేజర్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో బీసు వెంకటయ్య, కుమారస్వామి, స్వామి, మహేందర్ రెడ్డి, ముత్తయ్య, పాపయ్య, నర్సిరెడ్డి పాల్గొన్నారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

చౌటుప్పల్ : ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని దివీస్ పరిశ్రమ జనరల్ మేనేజర్ సుధాకర్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని లింగోజిగూడెం గ్రామంలోని దివీస్ పరిశ్రమలో ఎల్బీనగర్ రీజినల్ ఈఎస్ఐ ఆస్పత్రి ఆధ్వర్యంలో మెగా వైద్యశిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది ఉద్యోగులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

బీబీనగర్: మండలంలోని వెంకిర్యాల గ్రామంలో పునర్నిర్మిస్తున్న శ్రీ లక్ష్మీనారాయణస్వామి ఆలయానికి ఎంపీపీ యర్కల సుధాకర్‌గౌడ్ శనివారం రూ. లక్ష విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ లక్ష్మీపద్మావతిశ్రీనివాస్, ధర్మకర్తలు అశోక్‌కుమార్, రమేష్, రాజేశ్వర్, యాదగిరి, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

హెచ్ఐవీ, ఎయిడ్స్ నిర్ధారణ పరీక్షలు

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని గాంధీనగర్ ఎస్సీ కాలనీలో సెల్ ఫండ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఐసీటీసీ కౌన్సిలర్ సైదులు, ల్యాబ్ టెక్నీషియన్ లతీఫ్‌లు శనివారం కాలనీవాసులకు హెచ్ఐవీ, ఎయిడ్స్ నిర్ధారణ పరీక్షలు చేయించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కూరెళ్ల కుమారస్వామి, సదాశివుడు, కూరెళ్ల కృ ష్ణ పాల్గొన్నారు.

పలువురికి ఆర్థికసాయం

గుండాల : మండలంలోని వెల్మజాల, సీతారాంపురం, బ్రాహ్మణపల్లి గ్రామాలకు చెందిన పలువురికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య శనివారం ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు సంగి అలివేలు వెంకటాద్రి, కేమిడి అనితారవికుమార్, నాయకులు మంద రాములు, నర్సిరెడ్డి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అడ్డగూడూర్ : మండలంలోని గట్టుసింగారం గ్రామానికి చెందిన సీలగిరి చిన్న అంజయ్య పెద్ద అల్లుడు రామ్మూర్తి ఇటీవల మృతి చెందాడు. తెలంగాణ ఉద్యమకారుడు, ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు వాణిశ్రీకాంత్‌రాజ్ శనివారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5 వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, ఆరాధ్య ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

మోత్కూరు : మండలంలోని దాచారం గ్రామంలో పంజాల రాజమ్మ తల్లి పొడిచేటి చంద్రమ్మ శనివారం మృతి చెందారు. చంద్రమ్మ మృతదేహాన్ని సందర్శించి పూల మాలలు వేసి నివాళులర్పించారు. మృతురాలి కుటుంబానికి రూ.3 వేల ఆర్థిక సహాయాన్ని మాజీ సర్పంచ్ బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కడమంచి వస్తాద్ అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జిలుకర యాదగిరి, సాదుల నర్సింహ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : మండలంలోని ఆరూర్ మధిర అప్పారెడ్డిపల్లెకు చెందిన మెడుదుల సోమయ్య ఇటీవల మృతిచెందాడు. మాజీ ఎంపీపీ తుమ్మల నర్సయ్య శనివారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 5 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆవుల స్వామి, ఆవుల సత్యనారాయణ, చెమ్మయ్య, లింగయ్య, నాగరాజు, ప్రభాకర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, కృష్ణారెడ్డి, రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

బాహుపేట పాల సంఘం చైర్మన్‌గా శ్రీశైలం

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని బాహుపేట గ్రామ పాల సంఘం చైర్మన్‌గా భూష శ్రీశైలం ఎన్నికయ్యారు. శనివారం గ్రామంలో నిర్వహించిన పాల సంఘం సొసైటీ ఎన్నికల్లో ఆయన గెలుపొందారు. డైరెక్టర్లుగా గీష సుధాకర్, ఎర్ర జహంగీర్ నియమితులయ్యారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ఇమ్మడి రాంరెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షులు కవిడె మహేందర్, కుండె క్రాంతి, పంజాల సురేష్, బిక్షపతి, పరశురాములు, భాస్కర్, బాలనర్సయ్య, సత్తిబాబు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎస్సీ సెల్ విభాగం జిల్లా కన్వీనర్‌గా మల్లేష్


నియామక పత్రం అందుకుంటున్న మల్లేష్

గుండాల : కాంగ్రెస్ ఎస్సీ సెల్ విభాగం జిల్లా కన్వీనర్‌గా మండలంలోని వంగాల గ్రామానికి చెందిన చిప్పలపల్లి మల్లేష్‌ను నియమిస్తూ శనివారం కాంగ్రెస్ ఎస్సీ సెల్ విభాగం జిల్లా చైర్మన్ దర్గాయి హరిప్రసాద్ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.